ఇక నియంత్రిత సాగు

- వ్యవసాయశాఖ అధికారులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశం
- అమ్ముడుపోయే పంటలనే వేయాలి
- వ్యవసాయశాఖ అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణలో తొలిసారి పండించిన ఆపిల్ పండ్లను బుధవారంనాడు ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌కు అందజేస్తున్న కొమురం భీం జిల్లా రైతు కేంద్ర బాలాజి. ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం ధనోరా గ్రామంలో 2 ఎకరాల్లో హెచ్‌ఆర్ 99 రకం పంటను బాలాజీ సాగు చేశారు.

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఈసారి వర్షాకాలం పంటతోనే రాష్ట్రంలో నియంత్రిత సాగు విధానం అమల్లోకి వస్తుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అన్నారు. మార్కెట్లో అమ్ముడుపోయే పంటలనే సాగు చేసే అలవాటు రైతాంగంలో రావాలని సూచించారు. వారిలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా వ్యవసాయ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తద్వారా అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రతి ఏటా, ప్రతి సీజన్‌లోనూ నియంత్రిత సాగు విధానం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. మార్కెట్లో అమ్ముడుపోయే పంటలను మాత్రమే పండించటం వల్ల వ్యవసాయం లాభసాటిగా మారుతుందని చెప్పారు. అప్పుడు పంటలకు ధర రాని దుస్థితి ఉండబోదని తెలిపారు. అంతిమంగా రైతు లాభం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటం కోసం జరుగుతున్న ఈ ప్రయత్నాన్ని అధికార యంత్రాంగం రైతుల సహకారంతో విజయవంతం చేయాలని కోరారు.

రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పంటల సాగు, నియంత్రిత పద్ధతి, అందుకు అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు, ఆ రంగానికి చెందిన నిపుణులతో ముఖ్యమంత్రి మూడు రోజుల పాటు విస్తతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. దేశంలో, రాష్ట్రంలో ఆహార భద్రత సాధించగలిగినప్పటికీ, పోషకాహార భద్రత సాధించలేదని సిఎం అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏది పడితే అది తింటున్నారు తప్ప బలవర్ధకమైన ఆహారం తినడం లేదని చెప్పారు. అలాంటి ఆహారాన్ని తినేలా ప్రోత్సహించాలని సూచించారు. అదే రకమైన పంటలను పండించాలని కోరారు. ప్రజల జీవన ప్రమాణాలతోపాటు, రోగ నిరోధక శక్తి పెరగాలని ఆకాంక్షించారు. చర్చల్లో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి.జనార్ధన్‌రెడ్డి, వ్యవసాయ యూనివర్సిటీ వీసీ ప్రవీణ్‌రావు, అగ్రో బిజినెస్ కన్సల్టెంట్ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సూచనలు...

- రాష్ట్రంలో, దేశంలో ప్రజల ఆహార అలవాట్లపై అధికారులు కచ్చితమైన అంచనాలు రూపొందించాలి. ఏయే ప్రాంతాలకు ఎలాంటి ఆహార పదార్థాలు అవసరమనే విషయాన్ని గుర్తించాలి. ప్రపంచ వ్యాప్తంగా ఏయే పంటలకు డిమాండ్ ఉందో తెలుసుకోవాలి. దానికి అనుగుణంగా రాష్ట్రంలో పంటలను సాగు చేయాలి. ఇది ఏ ఒక్క ఏడాదికో పరిమితం కావద్దు. నిరంతరం కొనసాగాలి. ఇందుకోసం ప్రభుత్వం అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ కమిటీని నియమిస్తుంది. నిపుణులు, నిష్ణాతులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తుల డిమాండ్, వాటి ధరలు తదితరాంశాలపై ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది. ఏయే పంటలు వేయడం వల్ల లాభం కలుగుతుందో సూచిస్తుంది. ఆ సూచనల ప్రకారం పంటలను సాగు చేయాలి.
- వ్యవసాయరంగంలో ఉత్పాదకత పెరగడం కూడా చాలా ముఖ్యం. సాగు పద్ధతుల్లో ప్రపంచ వ్యాప్తంగా అనేక మార్పులు వస్తున్నాయి. ఆధునిక సాగు పద్ధతులను అవలంభించాలి. ఎరువులు, పురుగు మందుల వాడకంలో కూడా శాస్త్రీయత ఉండాలి. మేలు రకమైన విత్తనాలు వేయాలి. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగాలి. దానికి అనుగుణంగా సాగును చేపట్టాలి. ఈ విషయాలపై కమిటీ ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ, తగు సూచనలు ఇవ్వాలి. ఈ కమిటీ సూచించిన విధంగా సాగు పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలి.
- రాష్ట్రంలో పత్తిని ఎక్కువగా పండిస్తున్నారు. ఈ పంటలో ఉత్పాదకత పెంచడానికి ఎలాంటి వ్యూహం అనుసరించాలి? ఏ రకమైన పత్తికి మార్కెట్ ఉంది? అలాంటి పత్తి సాగు చేయాలంటే ఏం చేయాలి? తదితర విషయాలను అధ్యయనం చేసి, తగు సూచనలు ఇవ్వడానికి వీలుగా ప్రభుత్వం కాటన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. ఇది రైతులకు చేదోడు వాదోడుగా ఉంటుంది.
- రాష్ట్రంలో పండే పత్తికి మంచి డిమాండ్ ఉంది. నూలు పొడవు ఎక్కువ ఉండడం వల్ల మంచి ధర వస్తుంది. అయితే పత్తిలో మట్టి, పుల్లలు, ఇతర చెత్త కలవటం వల్ల సరుకులో నాణ్యత (ఫేర్ ఆవరేజ్ క్వాలిటీ - ఎఫ్.ఎ.క్యు.) శాతం పడిపోయి, ధర తగ్గుతున్నది. కష్టపడి పంట పండించే రైతులు పత్తి ఏరిన తర్వాత అందులో చెత్తా చెదారం కలవకుండా జాగ్రత్త పడాలి. ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి.
- రాష్ట్రంలో జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల సామర్థ్యంపై కచ్చితమైన అంచనాలు వేయాలి. అవి సరిపోను ఉన్నాయా? ఇంకా నెలకొల్పాలా? అనే విషయంపై శాస్త్రీయమైన అంచనా ఉండాలి. పత్తి పంట పండే ప్రాంతాల్లోనే ఇవి నెలకొల్పడం వల్ల రవాణా వ్యయ, ప్రయాసలు కూడా తప్పుతాయి.
- రాష్ట్రంలో విభిన్న స్వభావాలు కలిగిన నేలలున్నాయి. ఏయే నేలలు ఏయే పంటల సాగుకు అనువైనవో తేల్చాలి. దానికి అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి. పంట కాలనీల ఏర్పాటు కోసం నేలల విభజన చేయాలి. ఈ వివరాలను రైతులకు తెలపాలి.
- ప్రజలు నిత్యం తినే పండ్లు, కూరగాయలను రాష్ట్రంలో దిగుమతి చేసుకుంటున్నాం. ఏయే రకాల పండ్లు, కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నామో లెక్కలు తీయాలి. వాటిని మన రాష్ట్రంలోనే పండించాలి. వాటి విషయంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రణాళిక రూపొందించి, అమలు చేయాలి.
- పట్టణ ప్రాంతాల్లో పండ్లు, కూరగాయల అవసరం ఎక్కువగా ఉంటుంది. అందుకే అక్కడి పరిసరాల్లోని భూముల్లో పండ్లు, కూరగాయల సాగుకు అనువైన నేలలను గుర్తించి, రైతులను ప్రోత్సహించాలి. దీనివల్ల అటు రైతులకు, ఇటు వినియోగదారులకు మేలు జరుగుతుంది.
- ఆలుగడ్డలు, అల్లం, ఎల్లిపాయలను ప్రజలు ఎక్కువగా వాడతారు. వీటిని దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. రాష్ట్రంలోనే వాటిని పండించాలి. ఎక్కడ పండించాలి? మేలైన సాగు పద్ధతులేంటి? తదితర విషయాలపై రైతులకు మార్గదర్శనం చేయాలి.
- ఉల్లిగడ్డల లభ్యత, ధరల విషయంలో ప్రతీ ఏడాది అనిశ్చితి, అస్పష్టత ఉంటుంది.ఇలా ఎందుకుండాలి? రాష్ట్ర ప్రజల అవసరాలకు తగ్గట్టు ఉల్లి సాగు చేపట్టాలి. ఎప్పుడూ కొరత లేకుండా చూసే వ్యూహాన్ని అవలంభించాలి.
- చిక్కుడు, మునగలో మంచి పోషకాలు ఉన్నాయి. వాటిని ఎక్కువగా తినేలా ప్రజలను చైతన్య పరచాలి. వాటి సాగు పెంచాలి.
- రాష్ట్రంలో కొత్తగా అనేక ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. మిషన్ కాకతీయతో చెరువుల నీటి సామర్థ్యం పెరిగింది. భూగర్భ జలాలు పెరిగాయి. 24 గంటల ఉచిత విద్యుత్ వల్ల బోర్ల కింద సాగు పెరిగింది. దీంతో ప్రతీ ఏటా కొత్తగా ఆయకట్టు పెరుగుతూ వస్తున్నది. పెరిగిన/పెరిగే విస్తీర్ణాన్ని సరిగ్గా అంచనా వేస్తూ, పంటల సాగు ప్రణాళికలు తయారు చేయాలి.
- హార్టికల్చర్ డిపార్టుమెంటును మారిన పరిస్థితులకు అనుగుణంగా మార్చాలి.
- సరైన పంటల లెక్కల నమోదు కోసం ప్రత్యేకంగా స్టాటిస్టికల్ విభాగం ఏర్పాటు చేయాలి.

సిఎం సహాయ నిధికి రూ.62 లక్షల విరాళం..

కరోనా వైరస్ నియంత్రణ కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు అండగా నిలిచేందుకు కోదాడ నియోజకవర్గానికి చెందిన పలువురు రైస్ మిల్లర్లు, వ్యాపారులు, కెమికల్ ఫ్యాక్టరీ యజమానులు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.62 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే బొల్లంమల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రికి ప్రగతిభవన్‌లో బుధవార అందించారు.

ఇంటర్ పరీక్షకు 96.87 శాతం మంది హాజరు

- థర్మల్ స్క్రీనింగ్ విద్యార్థులకు అనుమతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం జాగ్రఫీ, మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులకు థర్మల్ స్క్రీనింగ్ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి వారిని అనుమతించారు. మాస్క్‌లు ధరించి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. కరోనా వైరస్ నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద అధికారులు పలు జాగ్రత్తలు పాటించారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ రెండు పరీక్షలకు 861 మంది దరఖాస్తు చేశారని తెలిపారు. వారిలో 834 (96.87 శాతం) మంది హాజరయ్యారని పేర్కొన్నారు. 27 (3.13 శాతం) మంది గైర్హాజరయ్యారని వివరించారు. మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

నేచర్ ఇండెక్స్ ర్యాంకుల్లో నెంబర్‌వన్ ఎస్ఆర్ఎం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాట్వాంకులత్తూరు నిర్వహించిన నేచర్ ఇండెక్స్-2020 ర్యాంకుల్లో దేశంలోని ప్రయివేటు విశ్వవిద్యాలయాల్లో నెంబర్‌వన్ స్థానంలో ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నిలిచింది. దేశంలోని విశ్వవిద్యాలయాల్లో 21వ ర్యాంకును పొందింది. ఈ ర్యాంకులను నేచర్ ఇండెక్స్ 2019, జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు తీసుకున్న డాటా ఆధారంగా చేపట్టారని తెలిపింది. నాలుగు విస్తారమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎస్ఆర్ఎంఐఎస్‌టీని కెమిస్ట్రీలో 19వ ర్యాంకు, ఫిజికల్ సైన్సెస్‌లో 28వ ర్యాంకును ప్రకటించింది. నేచర్ అండ్ సైన్స్ జర్నల్ గ్రూప్‌లో ఎస్ఆర్ఎంఐఎస్‌టీకి దేశంలోనే ఐదో స్థానాన్ని కేటాయించింది. అన్ని ప్రచురణలూ ఇప్పటి వరకు 22 వేలకు చేరుకున్నాయి. యూనివర్సిటీ హెచ్-ఇండెక్స్ స్కోపస్ ఆధారంగా 83కు చేరుకుంది. నేచర్ ఇండెక్స్ డాటాబేస్ అనుబంధ గుర్తింపులకు, సంస్థాపరమైన సంబంధాలకు సంధానకర్తగా ఉంటున్నది. ప్రత్యేకంగా పరిశోధనాత్మక వ్యాసాలను 82 ఉన్నతమైన ప్రమాణాలు కలిగిన నేచురల్ సైన్స్ జర్నల్స్‌ను ప్రచురించింది. పరిశోధనాత్మక స్వతంత్ర గ్రూప్‌లను ఎంపిక చేసుకుంటుందని వర్సిటీ నిర్వాహకులు తెలిపారు.

కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

బాధిత కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్ల నలుగురు కాంట్రాక్టు కార్మికులు చనిపోయారనీ, వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఉపాధ్యక్షులు కె.సూర్యం, ఎస్ఎల్ పద్మ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాల్లో ఒక్కొక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. గాయపడిన కార్మికులకు రూ.50 లక్షలు పరిహారమివ్వాలనీ, వారు కోలుకునే వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులను భరించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కోల్ మైనింగ్ ప్రాంతాల్లో కార్మికులకు రక్షణ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల మరణానికి కారణమైన అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

LAURUS Labs
Knowledge. Innovation. Excellence

Laurus Labs Limited
CIN: L24239AP2005PLC047518
Registered Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam – 531021, Andhra Pradesh
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad – 500 034, Telangana
Phone: +91 40 3980 4333; Fax: +91 40 3980 4320
Email: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

NOTICE

NOTICE is hereby given that, pursuant to provisions of the Companies Act, 2013 and rules made thereunder read with the circulars issued by the Ministry of Corporate Affairs (MCA) and the Securities and Exchange Board of India (SEBI) on May 05, 2020 and May 12, 2020 respectively allowing the companies to hold their Annual General Meetings (AGMs) through Video Conferencing (VC) or Other Audio Visual Means (OAVM) due to COVID-19 pandemic restrictions for public gatherings, the 15th Annual General Meeting (AGM) of the Company is scheduled to be held on Thursday, the 09th day of July, 2020 at 03.00 PM through VC in compliance with the aforesaid circulars.

Further, the Register of Members shall be closed from July 03, 2020 to July 09, 2020 (both days inclusive) ('Book Closure dates') for the purpose of ascertaining the eligible shareholders for participating in AGM and for payment of final Dividend for FY 2019-20, if approved at the AGM.

For the above purpose, the AGM Notice and the Annual Report will be dispatched electronically to the e-mail addresses of the members registered with the Company/Registrar and Transfer Agent (RTA) / Depository Participants as per the aforesaid circulars.

In this regard, the Members whose email ids for all communications AND / OR Bank Account details for receipt of Dividend amount directly to the Bank Accounts, are not registered with their Depository Participants are hereby requested to register/update their email ids and Bank Account details with the respective Depository Participants or with M/s. KFin Technologies Private Limited (the Company's RTA) by following the below instructions:

➢ Send a request to the Company's RTA, M/s. KFin Technologies Private Limited on the email address – **einward.ris@kfintech.com** with subject line: **(unit-LAURUS LABS LIMITED)** mentioning:

a) For registering the email-address:
- Folio No./Client Id and DP-ID;
- Name of the Shareholder;
- Scan copy of the Share Certificate (for Physical Holders);
- Self-attested scan copy of the PAN Card and
- Self-attested scan copy of the Aadhar Card.

b) Along with the above details, for registering the Bank Account details:
- Name and Branch of the Bank;
- Bank Account Type;
- Bank Account Number;
- MICR Code;
- IFSC Code and
- Scan copy of the cancelled cheque bearing all the above details for authentication.

The AGM Notice and the Annual Report will also be made available on the website of the Company at **www.lauruslabs.com** and the Notice can also be accessed from the websites of the Stock Exchanges i.e. BSE Limited and National Stock Exchange of India Limited at **www.bseindia.com** and **www1.nseindia.com** respectively.

The Company is providing the remote e-voting facility as well as e-voting facility during the meeting. The members who have not registered their email addresses with the Company/RTA or Depository Participants can also cast their vote through the remote e-voting system or through e-voting during the meeting and the detailed procedure for remote e-voting and e-voting shall be given in the AGM Notice.

Shareholders may note that the Income Tax Act, 1961 (Act), as amended by the Finance Act 2020, mandates that dividends paid or distributed by Company after April 01, 2020 for Rs. 5,000/- or more shall be taxable in the hands of shareholders and the Company is required to deduct tax at source (TDS) from dividend paid to shareholders in accordance with the provisions of the Act.

The prescribed rates of TDS for various categories and the procedure for declarations are as follows:

i) Resident Shareholder:

Particulars	TDS Rate
With PAN	7.5% or as may be notified by the Government of India
Without/Invalid PAN	20% or as may be notified by the Government of India
Submission of declaration in Form 15G or Form 15H	NIL

For the above purpose, the shareholders are requested to update their PAN with the Company/RTA (in case of shares held in physical mode) and depository participants (in case of shares held in demat mode) to get the benefit of Lower TDS rate and to enable the Company to provide the TDS Certificates to the shareholders.

ii) Non-Resident Shareholder :

TDS Rate @ 20% plus applicable surcharge and Cess (OR) applicable Tax Treaty Rate under the Double Tax Avoidance Treaty (DTAA) between India and their country of residence (whichever is lower), subject to the fulfillment of the following requirements:

The Non-resident shareholders are requested to provide the following documents to avail the tax treaty benefits by sending an email to **einward.ris@kfintech.com** with subject line: **(unit-LAURUS LABS LIMITED)** on or before July 03, 2020:

➢ Declaration for "No Permanent Establishment" in India;
➢ Beneficial Ownership Declaration;
➢ Tax Residency Certificate (TRC) for FY 2020-21;
➢ Form 10F and
➢ Copy of Indian PAN (if available).

For Laurus Labs Limited
Sd/-
G. Venkateswar Reddy
Company Secretary

Place: Hyderabad
Date: June 03, 2020

ఆన్‌లైన్ క్లాసుల పేరుతో..

విద్యార్థినికి వేధింపులు

ఇద్దరు ఉపాధ్యాయులపై కేసు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులే దారితప్పారు. తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినికి అసభ్యకర మెసేజ్‌లు, వీడియో చాటింగ్ ద్వారా వేధింపులకు గురిచేశారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

షాబాద్‌లోని ఆమన్‌గల్ బాలికల గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని లాక్‌డౌన్‌తో ఇంటికి వచ్చింది. ఆన్‌లైన్ తరగతుల్లో పాల్గొం టుంది. ఈ క్రమంలో అదే పాఠశాలలో ఫిజిక్స్ బోధించే పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ ఫోన్‌లో విద్యార్థిని సందేహాలు నివృత్తి చేసే క్రమంలో అసభ్యకరంగా మెసేజ్‌లు పంపుతూ, వీడియో చాటింగ్‌ల ద్వారా వేధించేవాడు. ఇదే తరహాలో మరో ఉపాధ్యాయుడు సురేందర్ కూడా ఆన్‌లైన్ తరగతులపై చర్చిస్తూ అసభ్యకరంగా చాటింగ్ చేసేవాడు. ఈ విషయాన్ని గమనించిన విద్యార్థిని కుటుంబసభ్యులు బుధవారం షాబాద్‌లో పాఠశాల ప్రిన్సిపల్‌కు తెలిపారు. అనంతరం షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ శంకరయ్య తెలిపారు.

సిపిఐ సీనియర్ నాయకులు చౌదరి కన్నుమూత

నిస్వార్థ ప్రజా సేవకుడు

సంతాప సభలో పలువురు వక్తలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అనేక దశాబ్దాలపాటు కమ్యూనిస్టు పార్టీలో పనిచేసిన నాయకులు తుళ్లూరి వెంకయ్యచౌదరి(80) అనారోగ్యంతో మంగళవారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో కన్నుమూశారు. భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం సిపిఐ ఖమ్మం కార్యాలయంలో ఉంచారు. బుధవారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి నామా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సందర్శించి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. బుధవారం నిర్వహించిన సంతాప సభలో వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఐకి సుదీర్ఘకాలం కార్యదర్శిగా పనిచేసిన చౌదరి అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి, నిస్వార్థంగా పనిచేశారని కొనియాడారు. మార్క్సిజం పట్ల అచెంచల విశ్వాసాన్ని కలిగి చివరి శ్వాస వరకు ఆ లక్ష్యం కోసం తపించిన చౌదరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు.

ఉద్యమ నేపథ్యం..

టి.వి.చౌదరి 1942, నవంబర్ 25న కొణిజర్ల మండలం తనికెళ్లలో మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించారు. బిఎ వరకు చదవిన చౌదరి సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా గిరిప్రసాద్ ఉన్నప్పుడు పార్టీ సభ్యత్వం పొంది విద్యార్థి ఉద్యమంలో పనిచేశారు. 1972 నుంచి 1975 వరకు యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శిగా యువజనోద్యమాలకు నాయకత్వం వహించారు. ఎమర్జెన్సీ కాలంలో ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకాలోని బయ్యారం ప్రాంతంలో వినోభానగర్‌మొట్ల తిమ్మాపురం, గౌరారంలో 800 ఎకరాల్లో భూపోరాటానికి చౌదరి నాయకత్వం వహించారు. 1983లో సిపిఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి 15 సంవత్సరాలపాటు కొనసాగారు. వీరి హయాంలో గిరిప్రసాద్, పువ్వాడ, రజబ్‌అలీ, కొమరయ్య నాలుగు శాసన సభాస్థానాలతోపాటు, ఒక పార్లమెంట్ స్థానం సిపిఐ కైవసం చేసుకోగలిగింది. దీనికి తోడు రాజ్యసభకు గిరిప్రసాద్ ఎన్నికయ్యారు. 1996లో రజబ్ అలీ మరణం తరువాత ఉప ఎన్నికల్లో చౌదరి పోటీ చేసి ఓడిపోయారు. 2019 వరకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా కొనసాగారు. అనారోగ్య కారణాల వల్ల 2019 నవంబర్ నుంచి యాక్టివ్ బాధ్యతల నుంచి రిలీవ్ అయి రాష్ట్ర సమితికి ఆహ్వానితులుగా ఉన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- సిపి చేతుల మీదుగా అందజేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కానిస్టేబుల్ దయాకర్‌రెడ్డి కుటుంబానికి వెస్ట్‌జోన్‌లో పనిచేస్తున్న పోలీసులు రూ.15 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుల్సుంపురా పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన కానిస్టేబుల్ ఎ.దయాకర్‌రెడ్డి కొద్ది రోజుల క్రితం కరోనా వైరస్ బారిన పడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వెస్ట్‌జోన్ పరిధిల్లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు దయాకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ముందుకొచ్చారు. ఈ మేరకు వెస్ట్‌జోన్ పరిధిల్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ నుంచి సిపి వరకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలా మొత్తం రూ.15 లక్షలను జమచేశారు. వాటిని దయాకర్‌రెడ్డి పిల్లలపేరుతో పోస్టాఫీస్‌లో 'కిసాన్ వికాస్' పథకంలో జమచేశారు. నగరపోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగరపోలీస్ కమిషనర్ అంజనీకుమార్ చేతుల మీదుగా ఆ పత్రాలను దయాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సమావేశంలో వెస్ట్‌జోన్ డిసిపి, జాయింట్ కమిషనర్ ఎఆర్ శ్రీనివాస్, అదనపు డిసిపి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యానికి సుస్తీ..!

- మాటలకే పరిమితమైన సర్కారు
- కరోనా కట్టడిలో విఫలం
- ప్రమాదంలో ప్రజారోగ్యం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే నిధులు, నీళ్లు, నియామకాలు వస్తాయని అందరూ భావించారు. వైద్యరంగం మెరుగుపడుతుందని గ్రేటర్‌వాసులు విశ్వసించారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఆరేండ్లు గడుస్తున్నా నగరంలో వైద్యరంగం ఏ మాత్రమూ అభివృద్ధికి నోచుకోలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రేటర్ హైదరాబాద్‌లో 1000 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తామని చెప్పి 166తోనే సరిపెట్టింది. కరోనాను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలమైంది. ఫలితంగా ప్రజారోగ్యం ప్రమాదంలో పడింది. గ్రేటర్ హైదరాబాద్‌లో ముఖ్యంగా గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, నిమ్స్ పెద్ద ఆస్పత్రులు ఉన్నాయి. వీటికితోడు నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రి, కింగ్‌కోఠిలోని జిల్లా ఆస్పత్రులు అందుబాటులో ఉన్నాయి. అలాగే హైదరాబాద్ జిల్లా పరిధిలోని 14 క్లస్టర్లలో 85 పిహెచ్‌సిలు, 50 యుపిహెచ్‌సిలు ఉన్నాయి. సీజనల్ వ్యాధుల ఈ ఆస్పత్రులకు రోగుల తాకిడి ఎక్కువ కావడంతో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది ప్రభుత్వం. డివిజన్‌కు రెండు చొప్పున ఏర్పాటు చేయాలని, ఆ లెక్కన 150 బస్తీ దవాఖానాలను బట్టి మరో 50 ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని భావించింది. 2018లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాలో 122 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసింది. 2020 మేలో మరో 44 ఏర్పాటు చేయగా బస్తీ దవాఖానాల సంఖ్య 166కు చేరింది. కాగా ఈ దవాఖానాలకు ఇప్పటికీ సొంత భవనాల్లేవు. జిహెచ్ఎంసికి సంబంధించిన కమ్యూనిటీ హాల్స్, ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఈ బస్తీ దవాఖానాల్లో 22 లక్షల మంది చికిత్స పొందినట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. దోమల కారణంగా డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఫీవర్, కింగ్‌కోఠి ఆస్పత్రులకు అనుగుణంగా బస్తీ దవాఖానాలకు శ్రీకారం చుట్టింది. ఏర్పాటు చేసిన తర్వాత ప్రభుత్వంగానీ, అధికారులుగానీ అటువైపే మళ్లి చూడలేదు. బస్తీవాసులకు సరైన వైద్యం అందుతుందా? మందులు, వైద్యులు సరిపడా ఉన్నారా? అనే విషయాలను విస్మరించింది. పేరుకు మాత్రం మెరుగైన వైద్యం అందిస్తామని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం ఇందుకు విరద్ధంగా ఉంది. మెరుగైన వైద్యం పక్కనబెడితే ప్రభుత్వాస్పత్రుల్లో సరైన వసతుల్లేవు. జిహెచ్ఎంసి పరిధిలో వైద్యాన్ని పూర్తిగా ప్రయివేటుకు వదిలేసింది. హైదరాబాద్‌కు నలుమూలలా నాలుగు పెద్దాస్పత్రులు ఏర్పాటు చేస్తామన్న సిఎం కెసిఆర్ గచ్చిబౌలిలో టిమ్స్‌తో సరిపెట్టారు.

కరోనా కట్టడిలో ప్రభుత్వం విఫలం..

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారిని అరికట్టడంలో ప్రభుత్వం, జిహెచ్ఎంసి పూర్తిగా విఫలమైంది. రాష్ట్రవ్యాప్తంగా నమోదవుతున్న కేసులన్నీ జిహెచ్ఎంసి పరిధిలోనే వెలుగు చూస్తుంటే నివారణా చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం కరోనాతో బతకాల్సి ఉంటుందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. కంటైన్‌మెంట్ జోన్లు ఏర్పాటు చేసి కోవిడ్-19ను కట్టడి చేస్తామని చెబుతూ ఆ జోన్లలోని ప్రజలను పట్టించుకోవడం లేదు. ప్రతిరోజూ 50కి మించి పాజిటివ్ కేసులు నమోదవుతున్నా ప్రభుత్వం మ